క్లుప్తంగా

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా అన్ని సబ్జెక్టులలో బోధనను సిరిసిల్ల పాత బస్టాండ్ ఏరియాలోని మహతి మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో అందించనున్నట్లు బోధకుడు ప్రభాకర్ గురువారం తెలిపారు. సురేందర్ కుమార్ సమకూర్చే వసతులతో నిర్వహించే ఈ ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద, మధ్య తరగతి ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక బోధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు బోధన కేంద్రంలో సంప్రదించాలన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణం



ఉత్సవాల్లో పాల్గొన్న కొండూరు రవీందర్ రావు, నాయకులు

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల గ్రామంలో యాదవ, కురుమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప కల్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం డప్పుచప్పుళ్లు, ఒగ్గు కళాకారుల విన్యాసాల మధ్య మహిళలు బోనాలతో యాదవ, కురుమ కులస్తులు ఆలయానికి తరలివెళ్లారు. ఆలయ ఆవరణలో పెద్ద పట్నం వేసి బీరప్ప కల్యాణం జరిపించారు. కల్యాణ మహోత్సవానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్‌షోకు తరలిన నాయకులు

బోయినపల్లి: మాజీ సీఎం కేసీఆర్ గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన రోడ్‌షోకు మండలం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. మండలంలోని మాన్వాడ, కొత్తపేట, వరదవెల్లి, వెంకట్రావుపల్లి తదితర గ్రామాల నుంచి పలువురు బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

మోదీని కలవడం ఆనందంగా ఉంది



ప్రధానికి స్వాగతం పలుకుతున్న సాయిలు

ఎల్లారెడ్డిపేట: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవడం ఆనందంగా ఉందని ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోనేటి సాయిలు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం వేములవాడకు మోదీ వచ్చిన విషయం తెలిసిందే. బహిరంగ సభకు ముందుగా రాజన్న ఆలయంలో పూజలు చేసేందుకు వెళ్తున్న సమయంలో స్వాగతం పలికేందుకు పలువురు కార్యకర్తలను బీజేపీ జిల్లా నాయకత్వం ఏర్పాటు చేసింది. మండలం నారాయణపూర్‌కు చెందిన కోనేటి సాయిలుకు అవకాశం దక్కింది. ప్రధానిని కలిసే అవకాశం లభించడంతో ఒక సామాన్యుడికి బీజేపీలో ఇలాంటి గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మట్ట వెంకటరమణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కుక్కల దేవేందర్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, కరీంనగర్ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి కండువాలు కప్పారు. ప్యాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, కొండం రాజిరెడ్డి, అన్నమనేని నర్సింగరావు తదితరులున్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేయాలి

తంగళ్లపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనాథ్(వింకు) పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో మండలస్థాయి యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిశె ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న అడిషనల్ ఎస్పీ

సిరిసిల్లక్రైం: విధి నిర్వహణలో భాగంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య గురువారం ఎల్లారెడ్డిపేట నుంచి సిరిసిల్లకు ప్రధాన రహదారిపై వెళ్తుండగా వెంకటాపూర్ వద్ద ఓ శునకం రోడ్డుపై మృతిచెంది ఉంది. వెంటనే తన కారులోంచి దిగి శునకాన్ని రోడ్డు పక్కన వేశారు. రోడ్డుపై శునకం మృతదేహం వల్ల వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

వెన్ను కదులుతోంది..

- అధ్వానంగా పల్లెరోడ్లు
- ఏళ్లుగా మరమ్మతులు కరువు
- నడుం నొప్పులతో బాధపడుతున్న గ్రామీణులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

రోడ్ల వివరాలిలా..

ఆర్‌అండ్‌బీ రహదారులు :	53
పొడవు :	568 కి.మీ.
పంచాయతీరాజ్ రోడ్లు :	528
పొడవు :	1464.42 కి.మీ.
అంతర్ జిల్లా రోడ్ల పొడవు :	28.50 కి.మీ
అంతర్ మండలాల రోడ్ల పొడవు :	31.55 కి.మీ
తారు రోడ్ల పొడవు :	538 కి.మీ.



ఇది ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుంచి వీర్నపల్లి మండలానికి వెళ్లే రోడ్డు. ఎల్లారెడ్డిపేట శివారులో రాపెల్లివాగుపై వంతెన నిర్మాణం చేశారు. వంతెన పనులు పూర్తయినా రెండు వైపులా రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో వెళ్తున్న వారిలో చాలా మంది వెన్నుపూస నొప్పితో బాధపడుతున్న వారు ఉన్నారు. నడుం నొప్పులతో ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారు.

ఎల్లారెడ్డిపేట: అడుగుకో గుంత.. దుమ్ములేపుతున్న పల్లెరోడ్లతో జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా వాహనాలు నడిపినా ప్రమాదాలు జరగడం ఖాయం. గుంతల రోడ్లపై ప్రయాణాలు చేస్తూ వెన్నుపూస నొప్పులతో బాధపడుతున్నారు. వాహనాల జీవితకాలం సైతం సగానికి సగం పడిపోతుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అధ్వాన రోడ్లపై ప్రత్యేక కథనం.

పల్లెరోడ్లపై పరేషాన్

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని పల్లెల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ప్రతీ మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే రహదారులు ఛిద్రమయ్యాయి. పాడైన రోడ్లపై ప్రయాణిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా మరమ్మతులు లేక రోడ్లపై మోకాలులోతు గుంతలు పడి కనిపిస్తున్నాయి. ఎల్లారెడ్డిపేట నుంచి బండలింగంపల్లి రోడ్డు, ఎల్లారెడ్డిపేట నుంచి వీర్నపల్లి వెళ్లే రహదారి, మానాలా నుంచి మరిమడ్లకు వచ్చే అటవీప్రాంతంలోని రోడ్డు, వీర్నపల్లి మండల కేంద్రం, గర్జనపల్లి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. తంగళ్లపల్లి నుంచి ఇల్లంతకుంట వెళ్లే రోడ్డు ధ్వంసమైంది. ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి నుంచి బండలింగంపల్లి రోడ్డు కంకరతేలింది.

కదులుతున్న వెన్నుపూస

ధ్వంసమైన పల్లెరోడ్లపై ప్రయాణిస్తున్న గ్రామీణులలో చాలా మంది వెన్నుపూస నొప్పులతో బాధపడుతున్నారు. చాలా మందిలో వెన్నుపూస డిస్కులు కదిలి నడవలేని స్థితికి చేరుకున్నారు. గత నాలుగైదేళ్లలో ఇలా డిస్కులు కదిలి వెన్నుపూస ఆపరేషన్లు చేయించుకున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నడుం ఆపరేషన్లకు కనీసం రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. రోడ్లు మరమ్మతు చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పేర్కొంటున్నారు.

వెన్నుపూస నొప్పి వచ్చింది



ఆటో నడుపుతుడడంతో వెన్నుపూస నొప్పి వస్తుంది. మోకాలు లోతు గుంతలు పడి రోడ్లు అధ్వానంగా మారాయి. ఆటోలు సైతం పాడవుతున్నాయి. వాటి రిపేర్‌కు ప్రతీ నెల కనీస వెయ్యి, రెండు వేల వరకు వెచ్చించాల్సి వస్తుంది. రోడ్లు బాగు చేస్తే మాకు ఈ తిప్పలు తప్పుతాయి.

– డానియేల్, ఆటో డ్రైవర్, ఎల్లారెడ్డిపేట

వాహనాలు కుదేలు..



ఎల్లారెడ్డిపేట నుంచి బండలింగంపల్లి వరకు రోడ్డు ధ్వంసమైంది. అధికారులు మరమ్మతులు చేయడం లేదు. పనులపై ప్రతీరోజు ఎల్లారెడ్డిపేటకు రావడం ఇబ్బందిగా మారింది. వాహనాలు గుంతలలో పడి పాడవుతున్నాయి. ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి ఈ రోడ్డును మరమ్మతు చేయాలి.

– గోరిటికార్ జితేందర్, బండలింగంపల్లి

నిధులు రాగానే మరమ్మతు చేస్తాం

జిల్లాలో పాడయిన రోడ్లను మరమ్మతులు చేస్తాం. నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే ధ్వంసమైన రోడ్లు అన్నింటిని బాగు చేస్తాం. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో జిల్లాలోని కొన్ని రోడ్ల మరమ్మతు పనులు నిలిచిపోయాయి.

– కిరణ్, ఆర్‌అండ్‌బీ ఏఈ

వెలిచాలను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడరూరల్: వట్టెంలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



తంగళ్లపల్లి: ఇల్లంతకుంటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ

వేములవాడరూరల్: ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని తుర్కాషినగర్, ఫాజుల్‌నగర్, వట్టెంల, నమిలిగుండుపల్లి, నూకలమర్రిలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మాదిరిగానే బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో పక్కన పెట్టాలన్నారు. గత ప్రభుత్వం రేషన్‌కార్డులు, రైతులకు రుణమాఫీ చేస్తామని మోసం చేసిందన్నారు. నియోజకవర్గం పరిధిలో 3500 ఇండ్లు మంజూరయ్యాయని, వెంటనే అందజేస్తామన్నారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ ఎంపీపీ వెంకటేశంగౌడ్, రూరల్ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, స్వామి, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వందమంది మహిళలు పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. శ్రీగాధలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, జిల్లా నాయకులు రాంచంద్రారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

హామీలను అమలులో బీఆర్‌ఎస్ విఫలమైనందునే ప్రజలు గద్దె దించారని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్‌చార్జి కొండూరు గాంధీబాబు అన్నారు. ఎముద్రలింగాపూర్, మల్లుపల్లి, నాగంపేటలో ఈజీఎస్ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎంపీటీసీ నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, షాదుల్ పాష, నరేశ్, విజయ్‌రెడ్డి, ప్రశాంత్, ఎల్సాని దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలంలోని పలుగ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. పొత్తూరు, నర్సక్కపేట, జవారిపేట, గాలిపల్లి, ముస్కానిపేట, వంతడ్పులలో ఓట్లు అభ్యర్థించారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ఆయన చెల్లెలు రోజావాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. రాజన్నపేట, రాగట్లపల్లి, నారాయణపూర్, ఎల్లారెడ్డిపేటలో ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు సుధాకర్‌గౌడ్, గౌస్, లింగంగౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

వీర్నపల్లి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా సీపీఐ జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య సోమ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడారు. కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు మంజుల, రాజు, లక్ష్మణ్, కార్తీక్, దేవానందం తదితరులు పాల్గొన్నారు. శాంతినగర్, వన్‌పల్లి, జవహర్‌లాల్ నాయక్ తండాలో కాంగ్రెస్ నా యకులు ప్రచారం నిర్వహించారు. మండలకేంద్రంలో హనుమాన్ ఆలయంవద్ద కార్నర్‌మీటింగ్‌కు తరలి రావాలని మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్ కోరారు.

కోనరావుపేట: బావుసాయిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, పండుగ చంద్రయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కనగర్తిలో ఉపాధిహామీ పనుల వద్ద ప్రచారం చేశారు.

‘మల్లేశం పోరాట పటిమ స్ఫూర్తిదాయకం’



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కమ్యూనిస్టులు

సిరిసిల్లటౌన్: కమ్యూనిస్టుగా కార్మిక వర్గాల అభ్యున్నతికోసం కామ్రేడ్ సామల మల్లేశం పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. గురువారం సిరిసిల్లలో కామ్రేడ్ మల్లేశం సంతాపసభలో ఆయన మాట్లాడారు. ఆయన మృతి కార్మికలోకానికి, పార్టీకి తీరని లోటన్నారు. సామల మల్లేశం చిత్రపటానికి వామపక్షాల నేతలు నివాళి అర్పించారు. నాయకులు పంతం రవి, సోమ నాగరాజు, సీపీఎం కార్యదర్శి మూశం రమేశ్, సీపీఎంఎల్ నాయకుడు ఆకుల రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయాధికారి డీఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరానికి సీబీఎస్‌ఈ సిలబస్‌తో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులుగా పేర్కొన్నారు. మరిమడ్లలో బాలురకు, ఎల్లారెడ్డిపేటలో బాలికలు ప్రవేశాలు పొందవచ్చన్నారు. పదో తరగతిలో మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని, 24న ఆయాకేంద్రాల్లో కౌన్సెలింగ్ నిర్వహించి ప్రవేశాలు ఖరారు చేస్తామన్నారు.

రాత్రంతా అంధకారంలోనే..

- నారాయణపూర్‌లో చీకట్లు
- పట్టించుకోని సెస్ అధికారులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నారాయణపూర్‌లోని సబ్‌స్టేషన్‌లో సమస్య తలెత్తడంతో గ్రామంలో అంధకారం అలుముకుంది. టెక్నాలజీ అభివృద్ధి చెందినా.. బోలెడంత మంది సెస్ సిబ్బంది అందుబాటులో ఉన్నా ఒక్క రోజు మొత్తం సబ్‌స్టేషన్ మరమ్మతు పూర్తికాలేదు. ఫలితంగా గ్రామస్తులు బుధవారం రాత్రి జాగారం చేశారు. ఒక వైపు ఉక్కపోత.. మరో వైపు దోమల బెడదతో ఇబ్బంది పడ్డారు. కరెంట్ సరఫరా నిలిచిపోయిన విషయాన్ని గ్రామస్తులు సెస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. సెస్ అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జనవాసాల్లోకి నెమలి



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని జవ్వాజి కొమురయ్యకు చెందిన సామిల్ వద్ద జాతీయ పక్షి నెమలి గురువారం అందరినీ కనువిందు చేసింది. అడవిలోంచి నెమలి జనంలోకి రావడంతో గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ జిందం కళ



గంభీరావుపేట: ప్రచారంలో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

సిరిసిల్లటౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ కోరారు. గురువారం సిరిసిల్లలోని మూడు, తదితర వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. జిల్లాను కాపాడుకోవాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. వార్డు,పార్టీపెద్దలు పాల్గొన్నారు.

గంభీరావుపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. జగదాంబతండాలో ఉపాధిహామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్, కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, అంబర్‌నాయక్, బాల్యా నాయక్, గడ్డి హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఎన్నికల్లో ఓటు వేయాలని ఉమ్మడి కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ కోరారు. మల్యాల, ఆశిరెడ్డిపల్లె, నర్సింగాపూర్, లింగంపేట, కట్టలింగంపేటలో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఎంపీపీ బైరగోని లావణ్య, మాజీ ఎంపీపీ పెంటయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు రమేశ్, దశరథం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్, రాచర్ల తిమ్మాపూర్‌లో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. పలు గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, రమేశ్, కిషన్, రామ బీమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: మండలంలోని నూకలమర్రి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ కూలీల వద్ద బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు గూడూరి ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, ఏశ తిరుపతి, బొడ్డు నారాయణ, గొస్కుల రవి, గడ్డం హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో కరీంనగర్‌కు చేసిందేమీ లేదు

- బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు



మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీ నర్సింహారావు

వేములవాడ: మోదీకి డబ్బా కొట్టడం తప్ప ఐదేళ్లలో కరీంనగర్ చేసిందేమీ లేదని, గతంలో మాదిరిగా మరోసారి మోసపోవద్దని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ ఈనెల 8న వేములవాడ రాజన్నను దర్శించుకున్న సందర్భంగా సాకర్యాల గురించి మాట్లాడలేదన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మరోసారి బీజేపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదన్నారు. గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్ మాయమాటలతో మోసపోయామని చెబుతున్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలన్నీ ఎన్నికల స్టంటే నన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, శంకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే శిక్షణ ప్రారంభం



కరాటే శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

వేములవాడ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వేసవి కరాటే శిక్షణ ప్రారంభమైనట్లు కరాటే మాస్టర్ ఎంఏ మన్నాన్ గురువారం తెలిపారు. ఆసక్తిగల వి ద్యార్థులు ఉదయం 6 గంటలకు, సాయంత్రం 5 గంటలకు జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి కల్పించాలని, క్రీడల ద్వారా మానసికోల్లాసం, శారీరక ధారుడ్యం లభిస్తుందన్నారు. కరాటేతోపాటు కబడ్డీ, వాలీబాల్, యోగా, క్రికెట్, పోలీస్‌శాఖకు సంబంధించిన శిక్షణపై సైతం శిక్షణ ఉంటుందన్నారు. రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఉచిత వేసవి క్రీడాశిక్షణ కొనసాగుతుందన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన



ఎల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమువుతుందని, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, ఇన్‌చార్జి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్, గాజులపల్లి, అగ్రహారం, హరిదాస్‌నగర్, అల్మాస్‌పూర్ గ్రామాల్లో గురువారం బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు బుగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్‌కుమార్, స్వామి, సాయిలు, గణేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

వీర్నపల్లి: మండలకేంద్రానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బండి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. మాద్గుల లక్ష్మీరాజం, ప్రవీణ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: ప్రధాని నరేంద్రమోదీని మళ్లీ ప్రధాని కావాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు కోరారు. మండలంలోని నిజామాబాద్‌లో ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా బండి సంజయ్‌ను గెలిపించాలని కోరారు. ఆయనవెంట నాయకులు గొట్టె రామచంద్రం, నోముల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



బోయినపల్లి: ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని ఎస్సై దూలం పృథ్వీధర్ కోరారు. కొదురుపాక, నీలోజిపల్లిలో గురువారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ చేసిన అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడినా, అవాంఛనీయ సంఘటనలు జరిగినా చర్యలు తప్పవన్నారు.

రుద్రంగిలో భారీ వర్షం



మానాలలో కురిసిన వడగళ్లు

రుద్రంగి: మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. మండలకేంద్రంతోపాటు మానాలలో వడగళ్ల కురిశాయి. దీంతో మామిడి, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు కొట్టుకుపోయి ధాన్యం తడిసింది. ధాన్యాన్ని త్వరగా తూకం వేయాలని రైతులు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

వీర్నపల్లి : ఎర్రగడ్డతండాలో పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీ మాజీచైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య పార్టీలోకి ఆహ్వానించారు. సెస్ డైరెక్టర్ మ ల్లేశం, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్, పాల్గొన్నారు.